

# వేడుక

## వారణాసి ప్రసాదరావు

జనవరి 1... రేపైనా ఉత్సాహంగా, ఉల్లాసంగ ఉండాలి. ఉండేలా చూసుకోవాలి. రేపంతా బాగా జరిగితే, ఆ ఏడాదంతా అలాగే జరుగుతుందట. కనుక ఎప్పుడూ ఉండే గానుగెద్దు రొటీన్ నుంచి బయటపడి హేపీగా గడపాలి... ఎంజాయ్ చేయాలి... గత రాత్రి పడుకునేముందు [పన్నెండు గంటలకు ముందే] అనుకున్నాడు చిదానందం.

మనిషికి ముఖ్యావసరాలు గాలీ, నీరూ, తిండీ, గుడ్డా. ఆపైన వినోదం వగైరా... ముఖ్యావసరాల్లో మొదటిది తన స్వంత కొంప - నిజానికి అద్దె కొంపలో కరువుగానే ఉంటుంది ఎప్పుడూ. కార్పొరేషన్ వాళ్ళు పొద్దున్నే నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పిన తరువాత, క్షమాపణలు కోరుకున్నారు [రేడియోలో] ఆ పేటకు ఆ పూట రెండో అవసరం రాదని.

చిదానందం ఎప్పటిలా చిందులేయ దల్చుకోలేదు. తమ పేటకు అవతల మెయిన్ రోడ్డులో తన ఫ్రెం డొకడు ఈ మధ్యనే బ్రహ్మాండమైన హొటలు కట్టించాడు. ఆ ఫ్రెం డోసారి తనను ఆహ్వానించినట్టు గుర్తు. వెళ్ళాలి. చిదానందం ఫ్రీగా నిట్టూర్చాడు.

శ్రీమతి నీళ్ళూ నిప్పుల ప్రయత్నంలో ఉంది ! ఆమె ప్రయత్నా లన్నిటినీ ఆపుచేయించి బయలుదేరదీశాడు [స్నానం...? అక్కడి ఆ అద్దె కొంపల ఉమ్మడి ఉప్పునీటి బావి నీళ్ళు ఎదో కొద్దిగా చిలకరించుకున్నారు]. బ్రెడ్డుతో ఉదయం ఆకల్ని 'విరగ్గొట్టించి' ఉంచడంతో పిల్లలు కాస్త శాంతించి ఉన్నారు.

భార్యా పిల్లలతో సరదాగా మనోల్లాసాన్నీ... మధురమైన అనుభవాల్నీ వగైరానీ [ఓ-రోజైనా చాలు] పొందాలని ఎవరి కుండదు? ఉండితీరాలి కనుక చిదానందం సకుటుంబంగా బయలుదేరాడు.

ఎదురుగా ఆ హొటల్. హొటల్‌ని చూస్తూనే శ్రీమతి వద్దంది. వర్యాలేదు, ఫ్రెండు దన్నాడు చిదానందం.

హొటల్‌లోని కడుగు పెడుతూ ఫ్రెండుకోసం వాకబు చేశాడు. ఫ్రెండ్‌గారు పనిమీద బయటి కెళ్ళారు. అరగంటలో రావచ్చని కేష్ కౌంటర్ దగ్గరి [విలన్ లాంటి] మనిషి సమాధానం.

ఫ్రెండ్ వస్తాడేమో అని అక్కడి పేపర్లు తిరగేస్తున్నట్టు నటిస్తోన్న చిదానందానికి చిరాక మొలకెత్తసాగింది. పిల్లలు ఆకలీ అని గో పెడుతున్నందుకు చిదానందం చిరున తెచ్చుకుంటూ లేచి అయిదు మీల్సు కూప తీసుకున్నాడు.

భోజనాలు బ్రహ్మాండంగా ఉన్నాయ్. పిల్ల మాత్రం ఆ మీల్సంతా తినలేక వదిలేశా చిదానందానికి నగం ఆకలి మిగిలింది. పిల్ల వదిలేసినది తను తీసుకొంటేనో? కూర అద్భుతంగా కుదిరి ఉన్నాయ్. తీసుకొ మనుకుంటూ ఉండగానే హఠాత్తుగా ఎవరో నేసి నట్టనిపించి ఉలిక్కిపడ్డాడు. పడుతు చటుక్కున చేయబోతున్న పనిని ఆపేసి చూశా

వాడు... ! ఎప్పు డూడిపడ్డాడో తెలీదు. తినేసేలా తనని చూస్తున్నాడు. ఛీ... ఛీ ! వెధవ ! తమ పాలిట శత్రువులా దాపురించాడు. ఇక వీ డెదురుగా... వీ డుండగా... ఉండి వెకిలి నవ్వులు నవ్వుతూ ఉండగా చూస్తూ త నెలా భరించగలడు?

గబుక్కున లేచి పోయాడు చిదానందం - బిల్లు నలబై.

కార్యక్రమంలో మొదటిది సినిమా. కానీ అనుకోకుండానే రెండోదైంది.

ఏ.సీ. థియేటర్ కాంపౌండులోని కడుగు పెడుతూనే పాప ఐస్‌ఫ్రూట్ కేడ్చింది. పిల్లాడు ఎవరో తింటున్నది చూసి చాక్లెట్ బార్ - మూడ్రూపాయలది - పెద్దాడు మాత్రం పాప్‌కార్న్ తప్ప మరోటి తిన నన్నాడు. నిజాని కా వెధవ పాప్‌కార్నంటే చిదానందానికి ఒళ్ళంతా మంట. దోపిడీ సమాజానికీ, వ్యవస్థకీ పాప్‌కార్న్ లాంటివి మంచి ఉదాహరణలని అతని గట్టి అభిప్రాయం. తన స్వంత ఊరు చిట్టెలకపాలెంలో పది పైస లిస్తే మూడు దోసి ళ్ళిస్తారు. అలాంటి దిక్కడ... రూపాయన్నర లాక్కుని ఓ పేక ట్టిస్తాడు ఓ దోసెడయినా ఉండవ్.

శ్రీమతికి పిల్లల సంగతి చూడమని చెప్పి తాను నాలుగున్నర టిక్కెట్ల క్యూల కేసి నడిచాడు.

శ్రీమతి చిట్టెమ్మకి ఎన్నాళ్ళనుంచో ఓ చిలిపి కోరిక ఉంది - ఎన్నాళ్ళో అంటే తల్లైంది మొదలేమో - తనూ ఓ ఐస్ శంఖం [ఐస్ కోన్] కొనుక్కుని సర్దాగా తినాలి. సర్దాగా అంటే క్రీం ముద్దని చప్పరిస్తూ శంఖాన్ని కరకరా తినాలని అని. అబ్బే ఎక్కడ... తీరేది...? ఒక్కో శంఖం రెండున్నర. అయినా తను ఇలాంటి చోట్ల కొనుక్కుని సర్దాగా తింటే జనం చూసి నవ్వుతారేమో చిన్నపిల్లగా జమకట్టి అనుకుని భయపడింది మళ్ళీ. పిల్లలకే ఎవరి క్కావాల్సినవి వాళ్ళ క్కొనిచ్చి తను కాస్త దాహం తీర్చుకుందుకు వాటర్ కూలర్ కేసి నడిచింది.

వడివడిగా వెళ్ళిన చిట్టెమ్మ కూలర్ పని చేయడంలేదన్న చిన్న కాగితమ్ముక్క కూలర్ మీదే అంటించి ఉండటం చూసి నిట్టూర్చింది.

అక్కడ చిదానందమూ నిట్టూర్చాడు. అర్రూపాయలవి తప్ప అన్నీ హౌస్‌ఫుల్ ! కాసేపు అటూ ఇటూ చూసిన చిదానందానికి తన జూనియర్ విలాసరావు కొత్త పెళ్ళాంతో కొత్త స్కూటర్‌మీద వచ్చి నరాసరి అర్రూపాయల కౌంటర్ కేసి నడవడం చూశాడు. చిదానందం కాళ్ళని వెనక్కి తీసుకున్నాడు మనస్సుతో పాటు. సరిగ్గా అదే క్షణం జూనియర్ విలాసరావు తన పక్కకు వచ్చి విష్ చేయడం, అదే క్షణంలో 'వాడూ' మెరుపులా కనబడ్డంతో హుషారుగా నడిచాడు. శ్రీమతి దగ్గర హేండ్‌బాగ్‌లోని చిల్లరనోట్ల గురించి వస్తోన్న చిదానందంకు చటుక్కున కోపం వచ్చినా, అది సమయం కాదనీ... పైగా ఈ రోజు ఆనంద దినమనీ గుర్తుకొచ్చి చల్లబడిపోయాడు.

లేకపోతే ఏమిటీ? తనని చూస్తూనే అంతవరకు తను తాగుతోన్న కూల్‌డ్రింక్‌ను సగంలో ఆపి



"ఏంటి? ఎన్ని కళ్ళద్దాలు మార్చినా చదవలేకపోతున్నారు?" ఆశ్చర్యంగా అడిగాడు ఎగ్జామిన్ చేస్తూ ఐ స్పెషలిస్ట్.

"చిన్నప్పుడు స్కూల్‌కెళ్ళం దెలా చదవగల ననుకొంటున్నారు మరి?" తాపీగా అడిగాడు నిదానేశ్వర్రావు.

వాలి వీణామాధురి




... అంది కోపంగా రాణి.

"ఎప్పుడూ అలా జంతువులతో పోల్చొద్దన్నానా? ఇంతకీ ఏం చేస్తున్నావ్" కోపంగా అడిగాడు రాజు.

"ఇంకేం చేస్తాను? మీకూ, మీ మందకూ 'దాణా' సిద్ధం చేస్తున్నాను." మరింత కోపంగా జవాబిచ్చింది రాణి.

- వాలి వీణామాధురి.


# మీ గురించి శ్రద్ధ తీసుకోటానికి ఒక రోజు కేటాయించండి



## మెడినోవా ఆరోగ్య పరీక్ష!

పదవీ విరమణలో కూడా ఓ తీయదనం ఉంది. మీ మనవలతోపాటు మీరు ఓ చిన్నపిల్లాడయి వారి ఆటల్లో పాటల్లో లీనమయిపోతారు. ఆఫీస్‌లో సాధించాల్సిన లక్ష్యాలు, నిర్ణీత సమావేశాలు ఇవన్నీ ఇక గతానికి చెందినవి. ఇది మీ సమస్యలను పరిశీలించుకునే చక్కని అవకాశం. జీవితం ఆనందంగా ఆరోగ్యంగా జీవించతగిన ఓ వరం! మీకోసమనే కాదు, మీ కుటుంబం కోసమయినా మీరు దానిని సద్వినియోగపర్చుకోవాలి!

### మాస్టర్ హెల్త్ చెకప్ అంటే ఏమిటి?

సమగ్ర శ్రేణిలో జరిపే వివిధ పరీక్షలు మీ ఆరోగ్య పరిస్థితిని స్పష్టంగా మీ ముందుంచుతాయ్.


మీకు వీలున్న ఏ రోజయినా సరే ఉదయం ఎనిమిది గంటలకు ఉపాహారం, కాఫీ, టీలాంటివేమీ తీసుకోకుండా రండి! కేవలం కొద్దిగంటల సమయం పరీక్షలకోసం వినియోగించండి. ఆ సాయంత్రం మరోసారి వైద్యనిపుణుల సలహా సంప్రదింపులకోసం రావల్సి ఉంటుంది.

మెడినోవా ఆరోగ్య పరీక్షలు మీ జీవితంలో ఒక ప్రేమపూరితమయిన ఘట్టం!

Medinova
DIAGNOSTIC SERVICES

పంజగుట్ట, మెయిన్ రోడ్
హైదరాబాదు 500 482
ఫోన్లు : 221122 221133.

స్టాండర్ మెడికల్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్ వారి విభాగం




మరోదానికి ఆర్డరు చేస్తుందా? చిదానందం ముఖం ఆ డ్రింకు రంగులోనికి మారేదే... కానీ విలాసరావు ఈసారి తనని వింతగా చూడటం, ఆ వెనుకనే 'వాడూ' కళ్ళెగరేస్తూ ప్రత్యక్ష మవడంతో చిదానందం మొహం వెలిగింది మునుపటికన్నా.

గుటకలు మింగుతున్న వాడల్లా దాన్ని స్టైల్‌గా తాగాడు. వెధవ తారు రబగునీళ్ళకు ఏడా? బయటైతే ఆరే. ఈ డబ్బెడితే శ్రేష్ఠమైన రెండు కొబ్బరి బోండాలు గుండిగ లంతేసి వచ్చేవి. రుచికి రుచీ, ఆరోగ్యాని కారోగ్యమున్నూ. చిదానందం మనసు మారుమూలల్లో ఎవరో అనుకున్నారు.

తను శ్రీమతి కిచ్చిన పాకెట్ మనీ [వానిటీ బాగ్ మనీ కాబోలు] చెల్లు. ఇక తీయక తప్పింది కాదు తన స్వంత జేబులోని స్వంత పర్సు. టిక్కెట్లు తీసి థియేటరులోని కడుగు పెట్టాడు చిదానందం. ఒక్కసారిగా ప్రాణం లేచి వట్టి నట్టనిపించింది లోపలి వాతావరణం జిల్లు మనిపించడంతో. 'పాతిక రూపాయలకే ఊటీ చల్లదనం' అనుకుని మురిసిపోయాడు.

సినిమా మొదలవుతుందన్న సూచనగా లైట్లారినయ్.


చిత్రం ! చిత్రం మొదలు కాలేదు ! చిన్నగా ఉక్క మొదలైంది. ఎవరో అరిచారు "పవర్ కట్" అని. కాసేపు నిరీక్షించి మత్తుగా కళ్ళు తెరిచినయ్ లైట్లు !

సినిమా మొదలైంది జనరేటర్ సహాయంతో. సినిమాలో లీనమైన హౌస్‌ఫుల్ జనానికి తమ బట్టల్లోపల ఏవో పాకుతున్న ట్టనిపించి తడిమి చూసుకున్నారు. తరువాత అందరూ తెలుసుకున్నారు ఏసీ పని చేయడంలేదనీ, [పాపం ఫాన్లు లేవు] వానపాముల్లా చెమట కాలువలు కదులుతున్నాయనీ.

మ్యాట్నీ వదిలారు.

తరువాయి కార్యక్రమం చిట్టెమ్మది. 'అందం చందం' ఆహ్వానించింది. చిట్టెమ్మకు పెళ్ళికి ముందునుంచీ ఓ కోరిక మొలకెత్తి పెళ్ళి తరువాత మానైపోయింది. పాపం పెళ్ళిలో, అయినా ఆ కోరిక తీరింది కాదు. పదేళ్ళ దాంపత్యంలో ఏ యేటి కాయేడు వాయిదా వేస్తూ వచ్చిన చిదానందం ఎట్టకేలకు సరే అన్నాడు. ఆ నెల బడ్జెట్‌లో చిట్టెమ్మ పట్టుచీర కోరికకు నాలుగొందలు కేటాయించాడు.

"అందం చందం" మందిరంలోని కడుగు పెట్టిన - పాపం ఇద్దరికీ అదే తొలిసారి - దంపతు లిద్దరికీ మతులు పోయినయ్.




ఏమి ధగ ధగ ! ఏమి మెర మెర ! జిగ జిగ ! ఇది భారతదేశమా, దేవేంద్ర లోకమా? ఇద్దరూ పది నిముషాలసేపు లోపలంతా కలయతిరిగి మళ్ళీ భారతదేశానికి తిరిగి వచ్చారు "ఏం కావాలి సార్?" అన్న మాటకు.

అబ్బ... ఏం వినయం... ఏం మర్యాద !

చిదానందం చిద్విలాసంలోంచి తేరుకోకమునుపే 'వాడు' మళ్ళీ నవ్వుతూ అక్కడ కనిపించాడు.

ఆ రోజంతా వాణ్ణి తప్పించుకోవాలనే చూసిన చిదానందానికి ఆ పరిసరాల్లో వాణ్ణి చూస్తూనే కౌగలించుకోవా లనిపించింది.

ఇద్దర్నీ గమనించాడు 'అందం చందం' అధిపతి.

జిల్లుమనే కోలాలు మళ్ళీ దంపతుల చేతుల్లోనికి వచ్చినయ్.

చీరల సొగసూ, వైభవం చూస్తున్నంతసేపూ వాడు తమని అంగరక్షకుడిలా అనుసరిస్తూనే ఉన్నాడు. అందుకు చాలా గర్వపడ్డాడు చిదానందం. అంతకు మించి చిట్టెమ్మ.

చిదానందం దంపతులు మరో గంటకు బయటపడ్డారు. చిట్టెమ్మకు పట్టుచీర కోరిక నెరవేరింది. ఆరొందల రూపాయలది. అదీ మూడో వర్గం బాపతుదట.

"అబ్బ... ఈ రోజు చాలా హేపీగా గడిచింది కదండీ" - చిట్టెమ్మ ఆటో దిగి ఇంట్లో కడుగు పెడుతూనే అంది.

చిదానందం ఏమన్నదీ ఆమెకు వినబడినట్టు లేదు.

ఇంట్లో కరెంట్ లేదు ! నెత్తై పోల్‌మీదనే ఫ్యూజ్ పోయిందట. ఎట్టకేలకు పదిన్నర కావస్తుండగా కొవ్వొత్తుల వెలుగులో సాపాటు - దాన్ని కాండిల్ లైట్ డిన్నర్ అనాలి కాబో లనుకుని నవ్వుకున్నాడు చిదానందం - చేసుకున్నారు చిదానందం ఫామిలీ.

మర్నాడు - ఏ.సీ. థియేటర్లో తాము చూసిన 'మువ్వల మురళి' సినిమా తమ పక్క వీధిలోని సాదా థియేటర్లోకి మారింది. అక్కడ హైక్లాసే కేవలం నాలుగు రూపాయలు.

ఆ మర్నాడు - పక్క వాటా మద్రాసీ అయ్యరుగారి పెద్దమ్మాయి పురిటి కొస్తూ రెండు కంచి పట్టుచీరలు తెచ్చింది. ఒకటి వాళ్ళమ్మకు, ఇంకోటి కొనుక్కొనే వా ళ్ళెవరికైనా ఇచ్చేందుకట.

ఆ పట్టుచీరల అందం సొగసూ చూస్తూనే మతిపోయింది చిట్టెమ్మకు - వాటి ధర వింటూనే మూర్ఛపోయింది. నాల్గొందలేనట.

జనవరి 3...

రాత్రి పదకొండు.

'వాడి' పీక నొక్కుతూనే ఉన్నాడు చిదానందం హేపీ డే లెక్క గుర్తు వచ్చి కసికొద్దీ మ[illegible] నొక్కుతూనే ఉన్నాడు.

అయినా వాడు చస్తాడా? వా డన్న[illegible] చిరాయువు.

వాడు... వాడి పేరు 'మధ్య తరగతి మిధ్యా డాంబికరావు'. వాడి పీక రాత్రంతా నొక్కుతూనే ఉన్నాడు చిదానందం.

మరెప్పుడు తెల్లవారిందో! ★